మంగళవారం 30 జూలై 2024 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

మదనపల్లె ఫైళ్ళ దహనం సంఘటనలో..

**ఎంతటివారున్నా వదిలేది లేదు**

- మంత్రి అనగాని

6

**శ్రీశైలంకు భారీగా వరద మూడు గేట్లు ఎత్తివేత**

2



### ఐదేళ్లలో అర్హులైన

# పేదలందరికీ ఇళ్లు

**గృహనిర్మాణంపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం**

- లబ్ధిదారుల గుర్తింపునకు రాష్ట్రవ్యాప్తంగా సర్వే
- వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం
- మధ్యతరగతి వర్గాలకు, జర్నలిస్టులకు తక్కువ ధరలకే ఇళ్ల నిర్మాణం
- ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

2లో


### ఇక రాజముద్రతో

# పాస్ పుస్తకాలు

**ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం**

- గత పాలకుడి తప్పులు సరిదిద్దుతున్నామన్న సీఎం
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖలపై సమీక్ష
- అన్యాక్రాంత భూముల లెక్కలు తీయాలని ఆదేశం
- జగన్ బొమ్మ ఉన్న గ్రానైట్ రాళ్లను ఏంచేయాలనే విషయమై చర్చ

3



## చదువు విలువ తెలిసిన లోకేష్!

- పూర్తిగా విద్యాసంబంధిత సమాచారంతో అకడమిక్ క్యాలెండర్
- నేతల ఫొటోలు, పార్టీల రంగులు లేవు
- ఐదేళ్లుగా జగన్ ఇచ్చింది వైసీపీ క్యాలెండర్

- వివరాలు 3 లో..

### పొలిటికల్ పెన్‌కౌంటర్



మదనపల్లి ఫైళ్ళ దహనం సంఘటనలో ఎంతటివారున్నా వదిలిపెట్టేది లేదని మంత్రి అనగాని హెచ్చరించారు. జగన్ బొమ్మ ఉన్న సర్వే రాళ్ళకు 650 కోట్లు, పాస్ పుస్తకాలకు 13 కోట్లు వృధా చేశారన్నారు. 7వేల గ్రామాల్లో జరిగిన భూముల రీసర్వేను గ్రామ సభల ద్వారా పునఃపరిశీలన చేస్తామన్నారు.

*ఐదేళ్లుగా చెప్పెనుగా*
*వైకాపా.. అబద్ధాలు!*
*అసలు బొమ్మ కనిపించెను..*
*ప్రజల సొమ్ము రాళ్లపాలు!!*

*దస్త్రాలను దహించేస్తె*
*దాగవుగా దందాలూ..!*
*భూ కొక్కుల పాపాలకు*
*తగులునుగా శాపాలు!!*

*అగ్గి పెట్టినోడు ఎవడో*
*అందరికీ ఎరుకలే....!*
*పుటం పెట్టి కలుగునుంచి*
*బయటకు రప్పిస్తరులే!!*

*పెద్దిరెడ్డి మింగినాడు*
*గుడినీ గుడి-లింగాన్ని!*
*ఎవ్వరినీ వదలనంటు..*
*హెచ్చరించె.. అనగాని!!*

-మహాదేవ

### రాజకీయాలకతీతంగా

## పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండర్

- నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన
- విడుదల చేసిన మంత్రి నారా లోకేష్
- ఆగస్ట్‌లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం
- కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్



2లో

## పులుల సంఖ్య పెంచాలి

సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్న డిప్యూటీ సీఎం పవన్



7లో

## ఆయన వైఎస్ గోబెల్స్ రెడ్డి!

టీడీపీ నేత వర్ల రామయ్య ఎద్దేవా



6లో

## వినతులతో జనం బారులు

- 12 జిల్లాల నుండి 110 వినతులు
- గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలపై ఎక్కువ అర్జీలు
- వెంటనే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించాం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మి వెల్లడి

5లో



# బాబు.. ది బ్రాండ్!

- ఏపీపై దృష్టిపెట్టిన పారిశ్రామికవేత్తలు
- 2014-19 కాలంలో ఎఫ్‌డీఐల వరద
- 2019-24లో వైసీపీ విధ్వంస పాలన
- క్విడ్ ప్రో కో డీల్స్‌తో బెదిరింపులు..
- పెట్టుబడులకు ముఖం చాటేసిన ఇన్వెస్టర్లు
- కూటమి సర్కారు రాకతో మారుతున్న పరిస్థితి
- ఆరంభమే అదరగొట్టిన ఎన్డీయే సర్కారు
- బీపీసీఎల్, విన్‌ఫాస్ట్‌తో కొత్త ఉత్సాహం
- ఎఫ్‌డీఐలపై మళ్లీ చిగురిస్తోన్న ఆశలు..

- వివరాలు 4 లో..

చైతన్యరథం

# ఐదేళ్లలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు

## గృహనిర్మాణంపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం

- లబ్ధిదారుల గుర్తింపునకు రాష్ట్రవ్యాప్తంగా సర్వే
- వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం
- మధ్యతరగతి వర్గాలకు, జర్నలిస్టులకు తక్కువ ధరలకే ఇళ్ల నిర్మాణం
- ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారధి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ 2029కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఎన్నికల హామీని నెరవేరుస్తూ ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు గృహనిర్మాణశాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను,చర్చించిన అంశాలను రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వెల్లడించారు.

ఈ సమీక్షలో రాష్ట్రంలోని గృహనిర్మాణ స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పలు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు లక్ష్యాలను కూడా నిర్దేశించారన్నారు. రానున్న వంద రోజుల్లో 1.25లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు తక్కువ ధరలకే ఇళ్లను నిర్మించాలని ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా త్వరలోనే సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు.

### వెంటనే చెల్లింపులు

గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారన్నారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తయిన ఇళ్లకు కూడా చెల్లింపులు చేయలేదన్నారు. ఇటువంటి బాధిత లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహనిర్మాణ శాఖకు అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలను కల్పించలేదని, అటు వంటి లేవుట్లలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. 2014-19, 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగిందన్నారు. పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసీపీ ప్రభుత్వం పేదవారికి ఆర్థిక లాభం అందకుండా చేసిందన్నారు. వేదిక ఏదైనా సరేనా ఎస్సీ,ఎస్టీ, బీసీ అని గొంతు చించుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్ధిలేకుండా చేశారన్నారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం యూనిట్ ఖరీదు రెండున్నర లక్షలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 లక్షల నుండి రూ.1.00 లక్షల వరకూ లబ్ధి చేకూర్చిన విషయాన్ని మంత్రి పార్థసారథి గుర్తు చేశారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.4.00 లక్షల యూనిట్ ధరతో వచ్చే ఏడాది మార్చి నుండి ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్ధిచేకూర్చేందుకు త్వరలోనే సర్వే కూడా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పి.ఎం.ఏ.వై.పథకం ఆసరాతో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చేపట్టిన గృహాల్లో 8 లక్షల గృహాలు పురోగతిలో ఉన్నాయని, వాటి కూడా తమ ప్రభుత్వం పూర్తిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై 2.0 ప్రకారం కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని చోట, సంబంధిత లబ్ధిదారులకు కొత్త పథకంలో ఇళ్ల మంజూరుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.



## రాజకీయాలకతీతంగా

# పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండర్



- నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన
- విడుదల చేసిన మంత్రి నారా లోకేష్
- ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం
- కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. టీచర్లు, విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపికల్లో సైతం మంత్రి సందేశం, ఫోటోలు, పార్టీ రంగులు ఉండ రాదని ఆదేశించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ల పదవీకాలం జులైతో పూర్తయినందున ఆగస్టులో మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలని ఆదేశించారు.



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదల పర్య వేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయ్ లెట్స్ నిర్వహణ మెరుగుపర్చాలని, ఇందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సీబీఎస్‌ఇ స్కూళ్ల పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేష్ త్వరలో తదుపరి రూట్ మ్యాప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి లోకేష్, విధివిధానాలు ఖరారు చేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు భారీగా వరద

### మూడు గేట్లు ఎత్తివేత

శ్రీశైలం: భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు సోమవారం మూడు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. మధ్యాహ్నం 3గంటల సమయానికి శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.90 అడుగులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 182.61 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఇన్ 4,67,210 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 82,738 క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా.. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుంల చేశారు. కృష్ణమ్మ పరవళ్లను వీక్షించేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు.



# ఇక రాజముద్రతో పాస్ పుస్తకాలు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం



- గత పాలకుడి తప్పులు సరిదిద్దుతున్నామన్న సీఎం
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖలపై సమీక్ష
- అన్యాక్రాంత భూముల లెక్కలు తీయాలని ఆదేశం
- జగన్ బొమ్మ ఉన్న గ్రానైట్ రాళ్లను ఏంచేయాలనే విషయమై చర్చ


అమరావతి (చైతన్యరథం): ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పినట్టుగానే ఇప్పుడు చేసి చూపించారు. పట్టాదారు పాసు పుస్తకాలు సహా భూమి యాజమాన్య హక్కు పత్రాలపై రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రను మాత్రమే పరిమితం చేశారు. దీంతో రైతులు, భూయజమానులు సైతం ఊపిరిపీల్చుకున్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై తన బొమ్మ వేసుకుని తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడిన గత పాలకుడి తప్పులను సరిదిద్దుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తాత, తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులపై ఎవరి బొమ్మా ఉండకూడదన్నది ప్రజల అభిప్రాయమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాజముద్రతో కొత్త పాసుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. గత ప్రభుత్వం తరహాలో అహంకారం, పెత్తందారీ పోకడలు ప్రజా ప్రభుత్వంలో ఉండబోవని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ.. వారి ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాసు పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫొటోలు ముద్రించి రైతులకు, భూయజమానులకు అందించారు. దీంతో తమ పట్టా పుస్తకాల పై, భూముల పత్రాలపై పై జగన్ ఫొటోలు ఎందుకని రైతులు నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మందికి ఇచ్చిన పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకుని.. వాటిని తిరిగి రాజముద్రతో ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. కొత్తగా ఇచ్చేవాటికి మాత్రం ఎవరి బొమ్మ లేకుండానే రైతులకు, భూయజయమానులకు అందించనున్నారు. దీంతో రైతులకు, భూయజమానులకు భారీ ఊరట లభించనుంది. నిజానికి ఏ రాష్ట్రంలో కూడా.. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు అమలు చేసినా.. ప్రజల సొంత ఆస్తుల పత్రాలపై తమ బొమ్మలు వేసుకునేందుకు సాహసించలేదు.


అంతకు ముందు సచివాలయంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖలపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రెవెన్యూశాఖలో ప్రస్తుత పరిస్థితిపై అధికారులను ఆరా తీశారు. మదనపల్లె తరహా ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, గత ఐదేళ్లలో తెచ్చిన చట్టాలు, దుర్వినియోగమైన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజల పాస్ పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారు.

కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు. మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై జగన్ బొమ్మలు చెరిపేసేందుకు మరో రూ.15కోట్లు ఖర్చవుతుందని అధికారులు తాత్కాలికంగా అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీసీఎల్ఏ కమిషనర్‌లు ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు.

# చదువు విలువ తెలిసిన లోకేష్!




- పూర్తిగా విద్యాసంబంధిత సమాచారంతో అకడమిక్ క్యాలెండర్
- నేతల ఫొటోలు, పార్టీల రంగులు లేవు
- ఐదేళ్లుగా జగన్ ఇచ్చింది వైసీపీ క్యాలెండర్

అమరావతి(చైతన్యరథం): చదువు విలువ తెలియని జగన్ తనఐదేళ్ల పాలనలో అకడమిక్ క్యాలెండర్‌ని వైసీపీ క్యాలెండర్‌లా తన బొమ్మలు,పార్టీ రంగులతో నింపి వదిలేవాడు.విద్య విలువ తెలిసిన కూటమి ప్రభు త్వంలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్.. టీచర్లు, విద్యార్థులను ఆకట్టుకునేలా అకడమిక్ క్యాలెం దర్ ఉండాలని పట్టుబట్టి మరీ చెప్పి అదే విధంగా డిజైన్ చేయించి రిలీజ్ చేశారు. నారా లోకేష్ ఆదేశాల తో విడుదలైన అకడమిక్ క్యాలెండర్‌లో సీఎం చంద్రబాబు ఫోటోలు లేవు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఫొటో కూడా లేదు. ఉన్నదంతా సమాచారం మాత్రమే. చివరికి టీడీపీ, జనసేన, బీజేపీ రంగుల్లో ఏ ఒక్కటీ క్యాలెండర్‌కి పూయలేదు.

గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్లలో మొత్తం జగన్ బొమ్మలే ఉండేవి. అంతే కాకుండా వైసీపీ రంగులు పులిమి ఉండేది. ఇప్పుడు లోకేష్ అందుకు భిన్నంగా అకడమిక్ క్యాలెండర్‌లో రాజకీయాలకు తావు లేకుండా చేయటం విశేషం.

యువకుడైనా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ తన ప్రజాస్వామ్యబద్ధమైన పనితీరుతో ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. విద్యాశాఖ అంటే ఒక పరీక్ష, ఛాలెంజ్ గా తీసుకుని విద్యాశాఖలో విప్లవాత్మకమైన పద్ధతులు ప్రవేశపెడుతూ విద్యార్థులు, టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల ప్రశంసలు అందుకుంటున్నారు.

విద్యాశాఖ పరిధిలో అమలవుతున్న పథకాలకు స్ఫూర్తిప్రదాతల పేర్లు పెట్టి విద్యావేత్తలు, మేధావుల మన్ననలు పొందారు. విద్యాశాఖలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ బదిలీలు రద్దుచేసి పారదర్శకతకు తాము ఎంత ప్రాధాన్యం ఇస్తామో చెప్పకనే చెప్పారు. 16 వేల టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ వేసి నిరుద్యోగుల పాలిట ఆశాకిరణం అయ్యారు.

విద్యాశాఖలో ఏ నిర్ణయం తీసుకున్నా.. విద్యార్థులు-వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంఘాలతో చర్చించి మాత్రమే తీసుకుంటామని ప్రకటించి అలాగే చేస్తున్నారు.

టీచర్లు చూడగానే వారికి అకడమిక్ క్యాలెండర్ అనిపించేలా..క్లాసులో అతికిస్తే విద్యార్థులు ఆసక్తిగా చూసేలాగా తీర్చిదిద్దిన అకడమిక్ క్యాలెండర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఎన్ని పని దినాలు ఉండబోతున్నాయి, ఎన్ని సెలవులు ఇస్తున్నారు, పాఠశాలల టైమింగ్స్, పరీక్షలు, విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు ఇలా అన్ని వివరాలను ఇందులో పొందుపరిచారు. మార్పు రావాలని కోరుకోవడం కాదు..మార్పు తన నుంచే ప్రారంభించి ఆదర్శంగా నిలుస్తున్నారు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.



# బాబు.. ది బ్రాండ్!

- ఏపీపై దృష్టిపెట్టిన పారిశ్రామికవేత్తలు
- 2014-19 కాలంలో ఎఫ్‌డీఐల వరద
- 2019-24లో వైసీపీ విధ్వంస పాలన
- క్విడ్ ప్రో కో డీల్స్‌తో బెదిరింపులు..
- పెట్టుబడులకు ముఖం చాటేసిన ఇన్వెస్టర్లు
- కూటమి సర్కారు రాకతో మారుతున్న పరిస్థితి
- ఆరంభమే అదరగొట్టిన ఎన్డీయే సర్కారు
- బీపీసీఎల్, విన్‌ఫాస్ట్‌తో కొత్త ఉత్సాహం
- ఎఫ్‌డీఐలపై మళ్లీ చిగురిస్తోన్న ఆశలు..



అమరావతి (చైతన్యరథం): ఒక దేశానికైనా.. రాష్ట్రానికైనా - విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) అత్యంత కీలకం. వ్యాపార నిర్వహణకు అనువైన వాతావరణంతోపాటు పెట్టుబడులకు రక్షణ లభించి.. లాభాల పంట పండుతుందని పెట్టుబడిదారులు భావిస్తే ఆయా దేశాల్లోకి, రాష్ట్రాల్లోకి -ఎఫ్‌డీఐల వరదకు అవకాశముంటుంది. రాష్ట్రంలో విధ్వంస పాలనకు తెరపడి, ఎన్డీయే సర్కారు గద్దె నెక్కడంతో.. 2014-19నాటి రోజులను మళ్లీ చూస్తామన్న నమ్మకాలు ప్రజల్లో బలపడుతున్నాయి. 'సంపదను సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తానని' ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు - భారీఎత్తున విదేశీ పెట్టుబడుల సాధన దిశగానే అడుగులేస్తున్నారు. అనుక్షణం రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించే సీఎం చంద్రబాబు.. నిజానికి ఆరంభమే అదరగొట్టారు. గద్దెనెక్కిన నెల రోజుల కాలంలోనే రూ.75వేలకోట్లపై హెచ్‌పీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు బీజం వేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరిపిన హెచ్‌పీసీఎల్ -అక్టోబర్‌కు ఫీజిబిలిటీ రిపోర్టుతో కలుస్తామంటూ సంతోషంగా ప్రకటించివెళ్లడం శుభతరుణం. రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటైతే 25వేలమందికి ఉపాధి లభిస్తుందన్నది అంచనా. మరోపక్క రూ.4వేల కోట్లతో ఏపీలో విస్తరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి విన్‌ఫాస్ట్ ఆసక్తిచూపడటం మరో గొప్ప విషయం. వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ల కంపెనీ రాష్ట్రంలో విస్తరణ కేంద్రాన్ని నెలకొల్పితే -ఉపాధి మార్గాలు మెరుగవ్వడం ఖాయం. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బెల్జియం, జపాన్ కంపెనీలు సైతం కొత్త ప్రభుత్వాన్ని కలిసి చర్చలు జరపడం బలమైన అడుగులుగానే చెప్పాలి.

రాష్ట్ర విభజన సమయంలో - ఆర్థిక కష్టాల సుడి నుంచి రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చేందుకు తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు రూపొందించిన ప్రణాళికల్లో విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ఒకటి. ఎఫ్‌డిఐల వరదను రాష్ట్రానికి మళ్లిస్తే.. ఆర్థికంగానూ, సామాజికంగా -రాష్ట్ర ప్రగతి నల్లేరుపై నడకవుతుందన్న చంద్రబాబు అంచనాలు అప్పట్లో అద్భుత ఫలితాలే ఇచ్చాయి. 2014-19 టీడీపీ హయాంలో రూ.65,327 కోట్ల ఎఫ్‌డీఐలు సాధించిన చంద్రబాబు -14.7 శాతం వాటాతో ఏపీని దేశంలోనే రెండోస్థానంలో నిలిపారు. కియా, ఇసుజు, హీరో మోటార్స్, అశోక్ లేలాండ్‌లు రాష్ట్రంలో అడుగుపెట్టింది ఆకాలంలోనే. విభజనతో నష్టపోయిన ఏపీ -ప్రగతి బాట పట్టాలంటే పారిశ్రామికీకరణతోనే సాధ్యమని భావించిన తెలుగుదేశం ప్రభుత్వం 2014లో ఆ దిశగా ప్రణాళికలు రూపొందించింది. 2014 నుంచి 2019 మధ్యలో సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాలలో పర్యటించి రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు దేశ విదేశ పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

2014-19 కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వలన ఆసియా దేశాల్లో నవ్యాంధ్రప్రదేశ్‌కు ఎనలేని గుర్తింపు వచ్చింది. 'మైక్రోసాఫ్ట్' అధినేత బిల్‌గేట్స్, 'కాన్సులేట్ జనరల్ ఆఫ్ ది రిపబ్లిక్ కొరియా' కాన్సుల్ జనరల్ క్యుంగ్సూ కిమ్‌లాంటి ఎందరో ప్రముఖులు, స్వదేశీ విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలు చంద్రబాబు కృషిని వేనోళ్ల కీర్తించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న అసమర్థ వైసీపీ -తన చేతగానితనంతో ఎఫ్‌డీఐల గవాక్షాన్ని మూసేసింది. క్విడ్ ప్రో కో పద్ధతికి కక్కుర్తిపడిన జగన్ సర్కారు-కొత్త కంపెనీలను ఆకర్షించడం మాటు అటుంచి.. వద్దామనుకున్న కంపెనీలు పారిపోయేలా చేశారు. 'మీరొస్తే మాకెంతిస్తారు' లాంటి అవినీతి బేరసారాలకు దిగడంతో -ఇన్వెస్టర్లు ఏపీకి ముఖం చాటేశారు. 2019-24 జగన్ జమానాలో వచ్చిన ఎఫ్‌డీఐలు మొత్తం రూ.6,808.20 కోట్లకు పరిమితం కావడం దారుణం. పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ 14వ ర్యాంకుకు పడిపోవడమే జగన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం.

2014-19లో రూ.65,327 కోట్లు విదేశీ పెట్టుబడుల (14.7 శాతం వాటా)తో దేశంలోనే రెండోస్థానంలో నిలిచిన ఏపీ.. 2019-24 మార్చి వరకు వైసీపీ ఏలుబడిలో కేవలం రూ.6,808.2 కోట్ల ఎఫ్‌డీఐలు సాధించి 14వ శాతానికి పడిపోయిందన్నది డీపీఐఐటీ తాజా గణాంకాలు చెప్తోన్న మాట. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని పతనానికి చేర్చిన వైసీపీ -ఐదేళ్లలో 7వేల కోట్ల విదేశీ పెట్టుబడులు సాధించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. జగన్ అసమర్థ విధానాల కారణంగా -విదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ 2వ ర్యాంకునుంచి 14వ స్థానానికి పడిపోయింది. ఐదేళ్ల చంద్రబాబు పాలనలో సాధించిన రూ.65,327 కోట్ల పెట్టుబడులకు, ఐదేళ్ల జగన్ జమానాలో సాధించిన రూ.6,808.2 కోట్ల పెట్టుబడులకు ఏమైనా పోలిక ఉందా? ఇదిచాలు, వైసీపీ రాష్ట్రాన్ని ఎంతటి అధోగతికి తోసేసిందో చెప్పడానికి. ప్రచారార్భాటానికి వైసీపీ ఏమాత్రం వెనుకాడదనడానికి ఇదే నిదర్శనం. చంద్రబాబు కృషితో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన కియా అనుబంధ సంస్థలు, ఫార్చూన్ 500, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, సింగపూర్ స్టార్టప్ వంటి ఎన్నో దిగ్గజ కంపెనీలు -జగన్ అననుకూల పాలనా విధానాలు చూసి పారిపోయారన్నది చరిత్రనుంచి చెరిపేయలేని సత్యం. ఒకవైపు కక్షసాధింపు చర్యలు, మరోవైపు జె-టాక్స్‌తో రాష్ట్రానికి కొత్తగా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు భయపడిపోయారన్నది కాదనలేని సత్యం!

విభజిత రాష్ట్రంలోనూ ఐటీకి అత్యంత ప్రాధాన్యమిచ్చి.. హైదరాబాద్‌కు దీటుగా అంతర్జాతీయ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని పెద్దఎత్తున పెట్టుబడుల ఆకర్షణకు ప్రణాళికలు రూపొందించారు చంద్రబాబు. కియా, ఇసుజు, హీరో మోటార్స్. ఫాక్స్ కాన్, సెల్‌కాన్ మొబైల్ కంపెనీలు.. కృష్ణా జిల్లాలో అశోక్ లేలాండ్ బస్సుల పరిశ్రమ, చిత్తూరు జిల్లాలో శ్రీ సిటీ ఇలా ఎన్నో పరిశ్రమలను నవ్యాంధ్రకు తరలివచ్చేలా ఆకర్షించింది తెలుగుదేశం ప్రభుత్వం. హెచ్‌సీఎల్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, ఏఎన్‌ఎస్ఆర్ వంటి ప్రఖ్యాత కంపెనీలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. తత్ఫలితంగా తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు దీటుగా ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలిపింది తెలుగుదేశం పార్టీ. జాతీయస్థాయికి మించి పారిశ్రామిక ప్రగతినీ (2014-19లో జాతీయస్థాయి 7.1శాతంవుంటే ఏపీలో 9.52శాతం) సాధించింది. తెలుగుదేశం హయాంలో అన్నిరంగాల్లో స్వదేశీ, విదేశీ పెట్టుబడులతో కలిపి మొత్తం రూ.11,17,907 కోట్ల పెట్టుబడులతో 40,969 పరిశ్రమలు ఏర్పాటై 13,88,733 ఉద్యోగాలు లభించాయి. కానీ సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం ఐదేళ్ల వైసీపీ హయాంలో రూ.3,38,054 కోట్ల పెట్టుబడులతో 99ఎంవోయూలపై సంతకంచేసింది. ఉపాధి అవకాశాలు 2,29,259అంటూ ఒప్పందాలు కుదుర్చుకోగా అందులో రూ.5,710 కోట్ల పెట్టుబడితో 18 కంపెనీలు మాత్రమే గ్రౌండింగ్ అయ్యి 9,158 మంది మాత్రమే ఉపాధి పొందారు. వైసీపీ చేతగాని తనాన్ని, అవినీతిని అర్థం చేసుకున్న ప్రజలు-జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడారు. చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి గద్దెనెక్కడంతో-రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ కంపెనీలు క్యూ కడుతున్నాయి. సంపద సృష్టి దిశగా ఏపీ బలమైన అడుగులేస్తుందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనమేం కావాలి?

**2014-19 మధ్య రాష్ట్రానికి వచ్చిన ఎఫ్‌డీఐలు**

| సంవత్సరం | ఎఫ్‌డిఐలు (రూ.కోట్లలో) |
|---|---|
| 2014-15 | 8,326 |
| 2015-16 | 10,315 |
| 2016-17 | 14,767 |
| 2017-18 | 8,037 (6వస్థానం) |
| 2018-19 | 23,882 (4వస్థానం) |
| మొత్తం | 65,327 |

(14.7శాతం వాటాతో దేశంలోనే రెండోస్థానం)

**2019-24 మధ్య రాష్ట్రానికి వచ్చిన ఎఫ్‌డీఐలు**

| సంవత్సరం | ఎఫ్‌డీఐలు (రూ.కోట్లలో) |
|---|---|
| 2019-20 | 1,475.99(12వ స్థానం) |
| 2020-21 | 638.72(13వ స్థానం) |
| 2021-22 | 1,681.61 (10వ స్థానం) |
| 2022-23 | 2,252.13 |
| 2023-24మార్చికి | 760.74 |
| మొత్తం | 6,808.20 |

(14వ ర్యాంకుకు చేరిన వైనం)

## గన్నవరం నుంచి మరిన్ని నగరాలకు విమానాలు

- ఇండిగో సర్వే చేసిన రూట్లలో విమానాలు నడపాలి
- విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వినతి
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అమరావతి: ఏపీలోని గన్నవరం నుంచి దేశం లోని వివిధ ప్రాంతాలకు విమాన సర్వీసులు నడ పాలన్న విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విజ్ఞప్తి పట్ల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సానుకూ లంగా స్పందించారు. గన్నవరం నుంచి వారణాసి, అహ్మదాబాద్, పూణే, కోల్‌కతా, బెంగళూరు వంటి నగరాలకు విమానాలు నడపాలని కేశినేని చిన్ని కోరారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, కోల్‌కతా వయా విశాఖపట్నం, బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, అహ్మదాబాద్, పూణే లకు విమాన సర్వీసుల ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇండిగో సర్వే చేసిన ఈ మార్గాల్లో వెంటనే విమా నాలు నడపాలని కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు సోమవారం ఎంపీ కేశినేని వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రాన్ని తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారని కేశినేని చిన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.



# వినతులతో జనం బారులు

- 12 జిల్లాల నుండి 110 వినతులు
- గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలపై ఎక్కువ అర్జీలు
- వెంటనే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించాం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మి వెల్లడి



అమరావతి(చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు 12 జిల్లాల నుండి 110 వినతులు వచ్చాయని... గత ప్రభుత్వంలో జరిగిన భూ కబ్జాలపై అధిక వినతులు అందాయని.. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి పరిష్కరించాలని ఆదేశించి నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మి తెలిపారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎక్స్ ఆర్మీ అధికారులు కూడా భూమస్యలపై వినతులుఇచ్చారన్నారు.గత ప్రభుత్వంలో అనర్హులుగా చూపి పింఛన్‌లు నిలిపేశారంటూ లబ్ధిదారులు వాపోయారని పేర్కొన్నారు.ఆ శాఖ మంత్రిగా పింఛన్ సమస్యలపై అధికారులకు ఫోన్ చేసి పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఎంఎస్ఎం ఇండస్ట్రీలో ప్రోత్సాహకాలపైనా వినతులు అందాయన్నారు. వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. లోకల్ ఇండస్ట్రీలకు సంబంధించిన పలుసమస్యలు వచ్చాయని.. వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కడప జిల్లాలో పనికి రాలేదనే కోపంతో ఒక వ్యక్తిపై వేడి నూని పోస్తే.. అక్కడి పోలీసులు నాడు ఆ ఫిర్యాదును పట్టించు కోలేనే వినతి అందిందని.. దానిపై వెంటనే అక్కడి పోలీసులకు ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.టీడీపీ ఆఫీసుకు వెళితే ప్రజల సమస్యలు వింటారు..సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ప్రజలకు కలిగేలా కృషిచేస్తామని పేర్కొన్నారు.

## వినతులు స్వీకరించిన కొండపల్లి, పనబాక లక్ష్మి

అతి నికృష్ట, నీచ, పైశాచిక పాలనలో మూగవోయిన బాధితుల గొంతులకు స్వేచ్ఛ లభించింది. గతంలో పాపాల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నుండి వైసీపీ పిల్ల సైకోల వరకు కొనసాగించిన దందాలు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలపై బాధితులు లబోదిబోమంటూ.. న్యాయం కోసం నేడు కూటమి నేతలు, అధికారుల వద్దకు క్యూ కడుతున్నారు. అధికారం చేపట్టిన మొదటి రోజు నుండే ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం.. ప్రజల నుండి వినతుల స్వీక రణకు శ్రీకారం చుట్టింది. అందుకోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను పెట్టింది. అంతే కాకుండా.. ప్రతి శనివారం నేరుగా సీఎం చంద్రబాబునాయుడే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను వింటున్నారు.మరోవక్క మంత్రులు, నాయకులు ప్రతిరోజు పార్టీ జాతీయ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల నుండి వినతులు స్వీకరించివారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. ఈ మేరకు సోమవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో...రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మిఅర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.

బూచోళ్ల భూదాహానికి... భకాసురుల అరాచకాలకు బలైన బాధితులు.. బటన్ నొక్కుడు మోసాలకు బలై అర్హులైనా లబ్ధి అందక నష్టపోయిన అభాగ్యులు.. అధిక సంఖ్యలో తరలివచ్చి తమ వినతులను జాతీయ కార్యాలయంలో అందించారు. గత పాలకుల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.అర్హులమైనా తమకు న్యాయం జరగలేదని వారు వాపోయారు. సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పనబాకలక్ష్మి వారికి భరోసా కల్పిస్తూ... గత పాలకుల పాపాలకు బలైన బాధితులకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిఒక్కరికి చట్టబద్దంగా న్యాయం జరిగేలా చూస్తామని అర్జీదారులకు వారు హామీ ఇచ్చారు.





గుంటూరు జిల్లా పేరేచర్ల తెల్లక్వారీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం ప్రతినిధులు తమ సమ స్యలు తెలుపుతూ.. 2020లో క్వారీకి దరఖాస్తు చేసుకుని వంద కుటుంబాలు బతుకుతున్నాయని... దాన్ని వైసీపీ నేత పీవీఆర్ లాక్కున్నాడని.. దాంతో ఇళ్ల గడవ కా.. పిల్లలను చదివించుకోలేక ఇబ్బంది పడుతున్నా మని.. కావున క్వారీని తిరిగి తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం కొలమడుగు పంచాయతీ,వేటగిరి కొత్తూరు గ్రామానికి చెందిన నాగరాజు భార్య శారద మాట్లాడుతూ... తమకు వారసత్వంగా వచ్చిన భూమిని దౌర్జన్యంగా కబ్జా చేశారని.. అక్రమార్కుల ఆక్రమణ నుండి తమ భూమిని విడిపించాలని కన్నీటి పర్యంతం అయ్యారు.

పల్నాడు జిల్లా మాచర్ల మండలానికి చెందిన బాణావత్ లక్ష్మానాయక్ టీడీపీ నేత కావడంతో తన పొలాన్ని వైసీపీ నేతలు లాక్కుని పొలంలోకి వెళితే చంపుతామని బెదిరిస్తున్నారని.. తన పేరు మీద ఉన్న పొలాన్ని నాటి ఎమ్మెల్యే పిన్నెల్లి సహకారంతో వైసీపీ నేతలు వారి పేరుమీదకు మార్చుకున్నారని. తనకు న్యాయం చేయాలని కోరాడు.

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం మల్లవేముల, పెద్దబోదనం గ్రామానికి చెందిన అబ్బాయిగారి చిన్న ఓబులమ్మ, కుమారి, గాదె ఉపశనయ్యలు తమ సమస్య చెబుతూ.. తాము ఎస్సీలమని.. వైసీపీ నేతలు తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి జేసీబీతో 30 మీటర్ల లోతు వరకు మట్టిని తవ్వి అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

నాడు జోగి రమేష్ ఆదేశాలో కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గంలోని బుక్ కీపర్లను మార్చకుండా ఆపేశారని.. పెడన నియోజకవర్గంలో బుక్ కీపర్లు బహిరంగంగా 2024లో వైసీపీకి అనుకూలంగా పనిచేశారని.. వారిని మార్చాలని పోతన వెంకటలక్ష్మీ నరసింహస్వామి కోరారు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కోటేశ్వరమ్మ విజ్ఞప్తి చేస్తూ... తాను బతికి ఉండగానే.. చనిపోయినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తన ఆస్తిని కొట్టేశారని..ఈ అన్యాయానికి సహకరించిన అధికారులు, దోపిడీదారులను కఠినంగా శిక్షించి తన ఆస్తి తనకు దక్కేలా చేయాలని గ్రీవెన్స్‌లో కోరారు.

ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం సోమవరపాడు గ్రామానికి చెందిన పోలా సుజాత వినతి పత్రం సమర్పిస్తూ.. తనకు భర్త లేడని, తనను అక్రమంగా గంజాయి కేసులో ఇరికించి వేధిస్తున్నారని...తనను జైలుకు పంపి ఇబ్బంది పెట్టారని... తనకు ఇద్దరు పిల్లలు ఇన్నారని.. ఆరోగ్యం కూడా సరిగ్గాలేదని.. తనను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని... వారి నుండి తనను ఆదుకోవాలని.. లేదంటే చావే శరణ్యమని మంత్రి, మహిళానేతల ముందు కన్నీరు పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన నేతలు వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు.

గతంలో తమకు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంచి మనసుతో బతుకుదెరువు కోసం పౌల్ట్రీ ఫారాలను ఇచ్చారని... వర్షాల కారణంగా అవి కుప్పకూలి నష్టపోయామని... వాటిపై అప్పులు కూడా పుట్టడంలేదని... వాటికి పక్కా రిజిస్ట్రేషన్ రికార్డులతో శాశ్వతంగా తమకు హక్కు ఉండేలా పాస్ పుస్తకాలు ఇప్పించాలని విశాఖ జిలా ఆనందపురం మండలం లొడగలవానిపాలెం గ్రామ పంచాయతీ వాసులు విజ్ఞప్తి చేశారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న దివ్యాంగుల పెన్షన్లు 2022, ఆగస్ట్ 1న తొలగించారని.. దివ్యాంగులపైనే ఆధారపడి కుటుంబ పోషణ నడుస్తున్న ఇళ్లు చాలా ఉన్నాయని.. వైసీపీ తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని టీడీపీ వివిధ ప్రతిభవంతుల విభాగం ప్రధాన కార్యదర్శి పెండెం గాంధీ కోరారు. దివ్యాంగులకు ప్రత్యేక చట్టం అమలుచేసి 40% నుండి 100% ఉన్న విజువల్ ఛాలెంజ్‌డ్ వారికి, బధిరులకు ఆర్టీసీలో రాయితీ కల్పించాలని కోరారు.

తాను దివ్యాంగుడనని... బీఏ చదువుకున్నా ఉద్యోగం రాలేదని... తాను బతికేందుకు శ్రీశైలం దేవస్థానంలో షాపు కేటాయించాలని నాగరాజారావు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశాడు.

నరేగా సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు అములు చేసిన 23% పీఆర్సీ ప్రకారం జీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ... అర్జీ ఇచ్చారు.

కొల్లి గంగరాజు మాట్లాడుతూ తన భార్య విజయవాడకు చెందిన ఏజెంట్ కుమారి ద్వారా దుబాయ్ వెళ్లిందని... తన భార్య వెళ్లి 5నెలలు అయినా ఒక్కసారి కూడా మాట్లడలేదని. ఏం జరిగిందో ఏమోనని ఆందోళనగా ఉందని.. ఏజెంట్‌ను అడిగితే డబ్బులు కట్టమని బెదిరిస్తోందని.. దయచేసి తన భార్యను దూబాయ్ నుండి వెనక్కి రప్పించాలని విజ్ఞప్తి శారు.

అంతే కాకుండా వైసీపీ నేతలు పెట్టిన అక్రమ కేసులు,భూ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, దివ్యాంగ సమస్యలు, పింఛన్ సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఫీజుల సమస్యలు, కారుణ్య నియామకాలు ఇలా అనేక సమస్యలతో వందలం మంది అర్జీ దారులు నేడు గ్రీవెన్స్ కు పోటెత్తారు.

---

# రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తాం

- గంజాయి వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం
- గత ఐదు సంవత్సరాల్లో అవినీతి తప్ప అభివృద్ధి లేదు
- వైసీపీ ఉనికి కోసమే శవ రాజకీయాలు
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఉద్ఘాటన

పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో గంజాయని పూర్తిగా నిర్మూలించటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో సవిత మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల జీవితాలు పాడవుతాయని, మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు చెప్పారు. వాటిని వినియోగించే వారిని గుర్తించి వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులుతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, వాడబోమని ప్రతిజ్ఞ చేయించారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. ఇప్పుడు పార్టీ ఉనికి కోసమే వైసీపీ శవరాజకీయలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### మదనపల్లె ఫైళ్ళ దహనం సంఘటనలో..

# ఎంతటివారున్నా వదిలేది లేదు

## స్పష్టం చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్

- ఇప్పటికే ఇద్దరు ఆర్డీఓలు, సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్
- భూ కబ్జాల నిరోధానికి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చే ఆలోచన
- భూముల రీసర్వేపై గ్రామ సభల ద్వారా పునఃపరిశీలన
- రెవెన్యూ శాఖలో ప్రక్షాళనకు త్వరలో శ్రీకారం

అమరావతి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలక్టర్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు, దస్త్రాల దహనం కేసులో ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి సత్యప్రసాద్ మీడి యా సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. మదనపల్లి సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడి యాను మూడు రోజుల పాటు అక్కడే ఉంచి పూర్తి స్థాయి విచారణ చేయించగా ఆయన విచారణ నివేదికను సోమవారం ప్రభుత్వానికి సమర్పించారని చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి ఇప్పటికే గత ఆర్డీఓ సహా ప్రస్తుత ఆర్డీఓను, ఒక సీనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశామన్నారు. ఈ సంఘటన విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల జరిగింది కాదని కుట్ర పూర్వకం గానే జరిగిందని ఇప్పటి వరకూ జరిగిన విచారణను బట్టి తెలుస్తోందని, ఇంకా పూర్తి విచారణ జరుగు తోందని దీనితో సంబంధం ఉన్న ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ పునరుద్ఘాటించారు.

### జిల్లాల్లో రెవెన్యూ అధికారుల పర్యటనలు

మదనపల్లెలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుల బాధితులు భారీగా వందల సంఖ్యలో తరలి వచ్చి ఫిర్యాదులు ఇచ్చారని అదే విధంగా వైసీపీ నేతలు, రాష్ట్ర వ్యాప్తంగా భూఅక్రమాలకు పాల్పడ్డారని వాటన్నిటిపైనా విచారణ జరిపిస్తామని చెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు, విశాఖ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ భూదందాలు జరిగాయని, వ్యవస్థల మీద నమ్మకం కలగాలి అంటే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. ముందుగా నాలుగు ప్రాంతాల్లో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా, సిసిఎల్ఏ జి.జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పర్యటిస్తారని ఆతదుపరి మిగతా జిల్లాల్లోను పర్యటించి భూఅక్రమాలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని చెప్పారు. అదే



విధంగా గత ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులకు దోచిపెట్టిన భూములను అవసరాలకు వాడకుండా దుర్వినియోగం చేస్తే ఆయా కేటాయింపులు రద్దు చేసే అంశంపై కూడా సీఎం సమీక్షించినట్టు తెలిపారు.

మదనపల్లి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి సమీక్షలో స్పష్టం చేశారని ఆ దిశగా త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. నేరాలు జరగ కుండా చూడడంతో పాటు నేరాలు చేసిన వారిని సకాలంలో శిక్షించడం కూడా ముఖ్యమని అందుకే భూ కబ్జాల నియంత్రణకు గుజరాత్ తరహా చట్టాన్ని తీసుకురావటంపై అధ్యయనం చేస్తున్నట్టు తెలిపారు.

### కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు

త్వరలో రాజముద్ర,క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తామని రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ వెల్లడించారు. ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే ఆ పొలం వివరాలతో పాటు ఆ పొలానికి దారి చూపే విధానం తెస్తామని చెప్పారు.

### అసైండ్ భూముల అక్రమాలపై సమగ్ర లెక్కలు

గత ప్రభుత్వంలో చుక్కల భూముల విషయంలో అనేక అక్రమాలు జరిగాయని ఒక మెమో ద్వారా అధికారాలు మార్చి అక్రమాలకు ఊతమిచ్చారని మంత్రి చెప్పారు. సంస్కరణల పేరుతో కొత్త చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానంపై కూడా సీఎం సమీక్షించినట్టు వివరించారు. అసైండ్ భూములు సామాన్యుల నుండి రాజకీయ నేతల చేతుల్లోకి వెళ్ళా యని, ఈ విషయంలో చాలా అక్రమాలు జరిగాయని, కొత్త చట్టం మూలంగా పేదలకు మంచి జరగకపోగా రాజకీయనేతలు లబ్ది పొందారని తెలిపారు. ఎస్సీల చేతుల నుండి భూములు ఎక్కడికి వెళ్ళాయని దానిపై పూర్తి నివేదకలు సిద్ధం చేయాలని, 22ఎలో ఎన్ని పెట్టారు.. ఎన్ని తీసేశారు.. ఎన్ని చోట్ల అటువంటి లావాదేవీలు జరిగాయనే దానిపై సమగ్ర లెక్కలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారని మంత్రి సత్య ప్రసాద్ చెప్పారు.

అంతేగాక పేదల ఇళ్ళ స్థలాల విషయంలో ఆ భూమి లావాదేవీలు ఎప్పుడు జరిగాయి, ప్రభుత్వం కొనడానికి ముందు ఆభూమి ఎవరి దగ్గర ఉంది తర్వాత ఎవరు కొన్నారు, అక్కడ అసలు ఆ భూమి ధర ఎంత ఉంది, ప్రభుత్వానికి ఎంతకు అమ్మారు అనే వివరాలు పూర్తిగా సేకరించాలని సీఎం ఆదేశించినట్టు రెవెన్యూ మంత్రి చెప్పారు.

### రీసర్వేపై గ్రామ సభలు

గత ప్రభుత్వ హయాంలో 7వేల గ్రామాల్లో భూము ల రీసర్వే చేశారని అవి వాస్తవంగా జరిగాయా లేదా అనే దానిపై గ్రామ సభలు ద్వారా పునఃసమీక్ష చేస్తా మని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

---

### టిడ్కో గృహాల వద్ద మూడు నెలల్లో

## మౌలికసదుపాయాలు

- వైసీపీ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది
- రాజధాని రైతులకు త్వరలోనే కౌలు డబ్బులు
- మంత్రి నారాయణ వెల్లడి
- రాజధానిలో టిడ్కో గృహాల పరిశీలన



అమరావతి (చైతన్యరథం): రానున్న మూడు నెలల్లో టిడ్కో ఇళ్లవద్ద మౌలిక సదు పాయాలు కల్పిస్తామని మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ చెప్పారు. రాజధాని అమరాతి పరిధిలోని మందడం, దొండపాడు లోని టిడ్కో గృహ సముదాయాలను తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్, టిడ్కో ఎండీతో కలిసి సోమ వారం మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులిచ్చామన్నారు. వీటిలో 4లక్షల 54వేల 704ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచామని చెప్పా రు. 2019 నాటికి 77వేల 371ఇళ్ల నిర్మాణం దాదాపుపూర్తి అయిం దన్నారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 3లక్షల 13 వేల 842ఇళ్లను 2లక్షల 62వేల 216కు తగ్గించేసింద న్నారు. వాటాల్లోనూ వైసీపీ ప్రభుత్వం కేవలం 90వేల ఇళ్లను మాత్రమే పూర్తిచేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పూర్తిగా నాశనం చేసిందన్నారు. వచ్చే మూడు నెలల్లో టిడ్కో ఇళ్లకు అన్నిరకాల మౌళిక వసతు లు కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం మొత్తం ఊడ్చేసిందన్నా రు. ప్రజలు కట్టిన పన్నుల ఆదాయం కూడా వైసీపీ ప్రభుత్వం వాడేసిందని నారాయణ చెప్పారు. రాజధాని రైతులకు త్వరలోనే కౌలు డబ్బులు విడుదల చేస్తామని సీఎం చెప్పారన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా గడువు పెంచాలని బ్యాంకులను కొరతా మని మంత్రి నారాయణ తెలిపారు.

---

# ఆయన వైఎస్ గోబెల్స్ రెడ్డి!

## టీడీపీ నేత వర్ల రామయ్య ఎద్దేవా

- అధికారం పోగానే అడ్డగోలు అబద్ధాలతో యాగీ
- 36 రాజకీయ హత్యలంటూ దుష్ప్రచారం
- ధైర్యం ఉంటే ఆ హత్యలు ఎక్కడ జరిగాయో, హతుల పేర్లేమిటో చెప్పాలి
- అవినీతి సంపాదన ఉందని ఢిల్లీకి ఎగేసుకుపోయి అభాసుపాలు
- దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్‌రెడ్డి మాటలు

అమరావతి(చైతన్యరథం): అవినీతి సొమ్ముతో ఢిల్లీకి ఎగేసుకుంటూ పోయి అక్కడ జగన్‌రెడ్డి అభా సుపాలు అయ్యాడని, జగన్‌రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు.ఆయన జగన్ మోహన్‌రెడ్డి కాదని... జగన్ గోబెల్స్‌రెడ్డని ఎద్దేవా చేశారు. 11 సీబీఐ ఛార్జ్ షీట్‌ల్లో ముద్దాయిగా ఉన్న జగన్‌రెడ్డి కోర్టులకు హాజరుకు కాకుండా తప్పించు కుని తిరుగుతూ అబద్ధాలు చెబుతున్నాడన్నారు. అబ ద్ధాలు చెప్పే జగన్‌కు అసలు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దమ్ముంటే 36రాజకీయ హత్యలు ఎక్కడ జరిగాయో చెప్పాలన్నారు. ఇకనైనా జగన్‌రెడ్డి కోర్టు లకు హాజరై తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని వర్ల రామయ్య హితవు పలికారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించా యంటూ దుష్ప్రచారం చేస్తున్న జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ఏదో చేయాలని చూసి అభాసుపాలు అయ్యాడని విమర్శించారు. జగన్‌రెడ్డి పెద్ద అబద్ధాల కోరు. జగన్‌తో పాటుగా కేసుల్లో ఏ 2గా ఉన్న విజయ సాయిరెడ్డి ఎక్కడ ఉన్నాడో తెలియదు.. వైసీపీ ప్రభు త్వంలో అన్నీ తానై వ్యవహరించిన సజ్జల రామ కృష్ణారెడ్డి ఎటుపోయాడో తెలియదు. జగన్ మాత్రం రాష్ట్రంలో హింస అంటూ అసత్య ప్రచారం చేస్తు న్నాడు. జగన్‌రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లిం చినట్లుగా ఉంది.11కేసుల్లో ఛార్జ్ సీట్లు ఎదుర్కొం టున్న వ్యక్తి ఈ జగన్. రూ.43వేల కోట్లు కొట్టా శారని సీబీఐనే చెప్పింది. అందుకే గతంలో 16 నెలలు జైలులో ఉండి కష్టమ్మీద బెయిల్‌పై బయటకి వచ్చాడు. జగన్ నేటికీ ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాలి. అబద్ధాలతో కోర్టులను మభ్యపెట్టి విచారణ కు గైర్హాజరవుతూ నేడు నీతులు వల్లిస్తున్నాడు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికార బాధ్యతలుని సాకుచెప్పి కోర్టులకు హాజరుకాలేదు. అధికారం పోయి 50 రోజులు అయినా జగన్‌రెడ్డి ఎందుకు కోర్టులకు హాజరుకావడంలేదని వర్ల రామయ్య నిల దీశారు. జగన్‌రెడ్డిపై ఉన్న 11ఛార్జ్‌షీట్‌ల వివరాలు వర్ల తెలియజేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రిగా ఉండగా.. నిబంధనలకు విరుద్ధంగా ఆయన భూములు కేటాయించిన సంస్థలన్నీ ఆయన తనయుడు జగన్ కంపెనీల్లోకి పెట్టుబడుల పేరుతో అక్రమంగా వందల కోట్ల రూపాయల నిధులు మళ్లించాయంటూ సీబీఐ 11 ఛార్జిషీట్లు దాఖలు చేసిందని వర్ల లెలిపారు.

ఇన్ని ఛార్జ్‌షీట్లు ఉండి,ఇన్ని అబద్ధాలు మాట్లాడే జగన్‌కు ఇతరులను విమర్శించే నైతిక హక్కులేదు. ప్రస్తుతం కూటమి పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉంది. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థ న్యా యంగా పెకుతోంది. జగన్‌రెడ్డి క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలి. కోర్టులో నిర్దోషిత్వాన్ని నిరూపించు కోవాలి. సామాన్యులు విచారణకు రాకుండా ఉంటే చట్టం ఊరుకోదు. అదే విధంగా జగన్‌రెడ్డి కేసులను న్యాయస్థానం సమీ క్షించి చర్యలుతీసుకోవాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డిపై వివిధ సందర్భాల్లో న్యాయస్థానాలు చేసిన వ్యాఖ్యలను రామయ్య ఉదహరించారు. జగన్ అక్రమాస్తుల కేసు లో ఎందుకు జాప్యం జరుగుతోంది? ముఖ్యమంత్రి కాబట్టే ఆలస్యమా? సీఎం అయితే హాజరు మిన హాయింపు అడుగుతారా? విచారణ సుదీర్ఘంగా



సాగుతుంటే మినహాయింపు ఎలాఇస్తారు. విచారణ సవ్యంగా జరుగుతుంటే సమస్యలెందుకు వస్తాయి. సీబీఐ నాలుగువారాల్లో అఫిడవిట్ దాఖలుచేయాలి.. **జగన్‌రెడ్డి బెయిల్‌రద్దు చేయాలంటూ రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.**

రూ.43వేల కోట్ల మొత్తం దుర్వినియోగమైందని ఆరోపణలున్న అక్రమాస్తుల కేసు ప్రజాధనంతో ముడిపడి ఉంది. నిందితుడి వ్యక్తిగత స్వేచ్ఛకంటే సమాజ విశాల ప్రయోజనాలే ముఖ్యం. కేసులో సాక్ష్యులను ప్రభా వితం చేయడానికి, ఆధారాలను తారుమారు చేయ డానికి అవకాశం ఉందని సీబీఐ వాదిస్తోంది.కేసు విచారణ ముగిసేంత వరకు జగన్ బెయిల్ పొంద లేరు.ఉపఎన్నికల్లో గెలుపొందిన అంశాలకు బెయిల్ కు సంబంధం లేదు.. **2012 జూలై 4న జగన్ బెయిల్ పిటిషన్ కొట్టేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సము ద్రాల గోవిందరాజులు వ్యాఖ్యలు.**

ఇంత తక్కువ వ్యవధిలో అన్ని వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి.. **14-09-2012 సెప్టెంబర్ 14న సుప్రీంకోర్టు వ్యాఖ్య.**

ఒక వ్యక్తి కేవలం పదేళ్లలో వేల కోట్ల రూపాయ లు ఎలా సంపాదించారు. దర్యాప్తు పూర్తయ్యేదాకా బెయిల్ సాధ్యం కాదు.. **2012 అక్టోబర్ 5న జగన్ బెయిల్ పిటిషన్‌ను కొట్టి వేస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

# పులుల సంఖ్య పెంచాలి

## సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్న డిప్యూటీ సీఎం పవన్

- టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- పులుల వేట, స్మగ్లింగ్ పై కఠినంగా వ్యవహరిస్తాం
- పులులను కాపాడితే అవే అడవులను రక్షిస్తాయి
- పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది
- వసుధైక కుటుంబంలో వన్య ప్రాణులూ భాగమే
- అటవీ శాఖలో ఉద్యోగుల కొరత, సమస్యల పరిష్కారానికి చర్యలు




అమరావతి(చైతన్యరథం):అడవిలో ఉండే పులులను కాపాడితే అవే అడవులను రక్షిస్తాయి, తద్వారా పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం నెలకొంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయంతీసుకున్నామన్నారు. పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గ్లోబల్ టైగర్ డే సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరిలోని అరణ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ టైగర్ డే పోస్టర్ విడుదలచేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్. కె.కె.రంగారావు (బేబీ నాయన) ఏర్పాటు చేసిన టైగర్స్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ హాబీ కలిగిన బేబీ నాయన, ఆయన మిత్రులు దేశంలోని జాతీయ పార్కులు, టైగర్ సఫారీల్లో తీసిన పులుల ఫోటోలను అక్కడ ప్రదర్శించారు. రాష్ట్రంలో పులుల సంఖ్య,అభయారణ్యంలో తీసుకోవలసిన భద్రత చర్యలపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ప్రతి ప్రాణి వసుధైక కుటుంబంలోకే వస్తుందన్నారు. అడవులు మన సంస్కృతిలో భాగం. అక్కడుండే ప్రాణులు కూడా మనకు ఎంతో అవసరం. వాటి సంరక్షణ బాధ్యతలు మనమే తీసుకోవాలి. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. జీ20 సమావేశాల సమయంలో వసుధైక కుటుంబం గురించి చెబుతూ ప్రకృతిలో భాగమైన చెట్లు, జంతుజాలం, క్రిమికీటకాలు.. అన్నీ వసుధైక కుటుంబంలో భాగమే అన్నారు. వాటిని కూడా మనం కాపాడుకోవాలి. అటవీశాఖా మంత్రిగా రాష్ట్రంలోని అటవీ సంపద, వన్యప్రాణుల రక్షణకు నేను పూర్తిగా కట్టుబడి ఉన్నాను. అధికారులు సైతం ఇదే లక్ష్యంతో పని చేయాలి. వారికి ఈ విషయంలో నా నుంచి పూర్తి సహకారం లభిస్తుంది. ప్రకృతితో కలసి బతకాలి అన్నది విశ్వమానవ సిద్ధాంతం. అలాంటి ప్రకృతిలో భాగమైన అడవులను వివిధ రకాలుగా వినాశనం చేస్తూ మనిషి తన రోజువారీ జీవితం గడుపుతున్నాడు. దీనికి ఎక్కడో దగ్గర ఫుల్‌స్టాప్ పడాలి. అడవుల విధ్వంసం అనేది ఆగాలి. అరణ్యాల్లో బతికే వన్యప్రాణులు, వాటి రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి. అక్రమంగా పులుల్ని వేటాడే వారిపైనా, స్మగ్లింగ్ కి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

### చిన్నపాటి అడవిగా నా ఇంటి ఆవరణ

ఇక్కడ ఒక విషయం చెప్పాలి... నా చిన్నతనంలో ఒంగోలులో ఉన్నప్పుడు మా వీధిలోకి ఒక పంగోలిన్‌ను అందరూ కలిసి కొట్టి చంపేశారు. అది ప్రమాదకరమా అని అడిగితే మాకూ తెలియదు.. ఏమైనా చేస్తుందేమోనని భయంతో కొట్టేశామన్నారు. వన్యప్రాణులపై భయంతోనే ముందుగా హాని తలపెడతారు. వన్య ప్రాణి పరిరక్షణ చట్టం, అటవీ పరిరక్షణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వసుధైక కుటుంబం అంటే మనుషులతోపాటు పశుపక్ష్యాదులు, చెట్లు, జంతువులు కూడా ఉండాలి. నేను రాజకీయ నాయకుడి కంటే ముందు ప్రకృతి సంరక్షకుడిని. నా ఫాం హౌస్‌లో ఎటువంటి క్రిమి సంహారక మందులు వాడకుండా సహజంగా పెరిగే మొక్కలు, చెట్లు, కీటకాలు పెరిగేలా చర్యలు తీసుకున్నాను. దీనివల్ల అనేక పక్షులు అక్కడికి వచ్చి చేరాయి. దీని కోసం మనం పెద్దగా ఏమీ చేయక్కర్లేదు. ఉన్నంతలో సంరక్షణ చర్యలు చేపడితే చాలు. హైదరాబాద్ లో నేను ఉండే 1400 చదరపు గజాల ఇంటి ఆవరణలోనూ సహజంగా పెరిగే ఏర్పాటు చేస్తే చిన్నపాటి అడవిలా తయారైంది. ఇప్పుడు అక్కడ అరుదైన పక్షులు కూడా అప్పుడప్పుడూ కనిపిస్తున్నాయని పవన్ చెప్పారు.

### వారి మాటలు కదిలించాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ లో పులుల సంరక్షణ గురించి చెబుతూ నల్లమల అడవుల్లో చెంచులు టైగర్ ట్రాకర్స్ గా ఉన్నారనీ, అక్కడ వన్యప్రాణుల సమాచారం అందించడంతోపాటు, అక్రమాలు జరగకుండా నిఘా ఉంచుతారని చెప్పటం ఆనందం కలిగించింది. పులులు చెంచుల సంస్కృతిలో అంతర్భాగం అని చెప్పిన ప్రధాని మాటలు స్ఫూర్తి కలిగించాయి. కొన్ని సంవత్సరాల కిందట- నల్లమల ప్రాంతానికి చెందిన చెంచు జాతికి చెందిన 16 ఏళ్ల శివ అన్న కుర్రాడు హైదరాబాద్‌లో మా ఆఫీస్ దగ్గరకి వచ్చాడు. అతనితో మాట్లాడినప్పుడు పర్యావరణ పరిరక్షణ మీద చెంచులకి ఉన్న నిబద్ధత తెలిసింది. అతను నా దగ్గరకు వచ్చిన పని.. నల్లమలలో యురేనియం మైనింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే జరిగితే మా అడవులు పోతాయి. పులులు చచ్చిపోతాయి. ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. నల్లమల విధ్వంసానికి గురవుతోంది. నా మాట ఎవరు వింటారో తెలియక మీ దగ్గరకు వచ్చాను.. ఏమైనా చేయమని అడిగాడు. ఆ క్రమంలో కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావుకి చెప్పి నల్లమలలో యురేనియం అన్వేషణపై అఖిలపక్షంతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాము. ఆ సమావేశంలో చిగుళ్ల మల్లికార్జున్ అనే చెంచుల ప్రతినిధి మాట్లాడిన మాటలు నన్ను కదిలించాయి. నల్లమలలో ఉన్న చెట్లు, జంతువులు, వాగులు అన్నింటినీ మేము దేవతలుగా కొలుస్తాం. పెద్దపులి అంటే పెద్దమ్మ దేవర, ఎలుగుబంటిని లింగమయ్యగా చూస్తాం. అడవి పందిని గూబల మస్సి, గారెల మస్సి, బంగారు మైసమ్మ అని పిలుచుకుంటాం. రేసు కుక్క మల్లికార్జునుడి భార్య మా బవరమ్మగా కొలుస్తాము. తేనెలో ఉండే తెల్లగద్దను మల్లమ్మ అంటాం.. అని అక్కడ తమ ఆచార వ్యవహారాలను, జీవితాన్ని వివరించారని పవన్ తెలిపారు.

### పని చేసిన అధికారులకు గుర్తింపు

బిభూతి భూషణ్ బంధోపాధ్యాయ రాసిన వనవాసి పుస్తకం చదివినప్పుడు ప్రకృతి ప్రాముఖ్యత అర్థం అయ్యింది. ఇప్పుడు నేను దేవుని దయతో ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాను. అంతర్జాతీయ పులుల దినోత్సవాన అధికారులకు మాటిస్తున్నాను. ఇక్కడ ఎంతో నిబద్ధత కలిగిన అధికారులు ఉన్నారు. అద్భుతంగా పని చేసిన కొంత మంది అధికారులకు గుర్తింపు రాలేదన్న విషయం నాకు తెలిసింది. గుర్తింపు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. మీరు చేసిన పని పది మందికి తెలిస్తే అది భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది. అధికారులు అటవీ పరిరక్షణ కోసం ప్రణాళికలు సిద్ధం చేయండి. వాటిని అమలుపరిచే బాధ్యత నేను తీసుకుంటా. ప్రజలకు చేరువయ్యేలా పని చేద్దాం. అవసరం అయితే అధికారులు చెప్పిన విధంగా పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం విధానంలో జూ పార్కులు అభివృద్ధి చేద్దాం. అటవీశాఖ మంత్రిగా, పర్యావరణ ప్రేమికుడిగా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటాను. అటవీ శాఖలో ఉద్యోగుల కొరత, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి అటవీ శాఖకు బడ్జెట్ పెంచే విధంగా, ఉద్యోగుల కొరత భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ చెప్పారు.

### శ్రీశైలం నుంచి శేషాచలం వరకూ అటవీ కారిడార్

పెద్ద పులుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటాము. నల్లమల, శ్రీశైలం నుంచి శేషాచలం వరకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తాము. టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్న పులుల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుందాం. వేటగాళ్లను ఉపేక్షించవద్దు. అటవీ ప్రాంతాల్లో స్థానికులకు జంతుజాలం ఆవశ్యకతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. అదే విధంగా శ్రీశైలం క్షేత్ర పరిసరాల్లోని అడవుల్లో ప్లాస్టిక్ వినియోగం పెరుగుతోందని అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు.పర్యావరణహితమైన ఆధ్యాత్మిక యాత్రలు చేసేలా భక్తులకు అవగాహన కల్పించాలని పవన్ కళ్యాణ్ అన్నారు.ప్రకృతి పరిరక్షణకు ఉద్యోగులు చేస్తున్న కృషిని అభినందిస్తూ రస్కిన్ బాండ్ రాసిన కవితను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పీసీసీఎఫ్ (హెచ్.ఓ.ఎఫ్.ఎఫ్.) చిరంజీవి చౌదరికి 'సీక్రెట్ నెట్వర్క్ ఆఫ్ నేచర్' అనే పుస్తకాన్ని పవన్ కళ్యాణ్ బహూకరించారు. కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, ఖజూరియా, సుమన్, రేవతి, రాహుల్ పాండే, శాంతిప్రియ పాండే, శరవణన్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు వింటూ...పరిష్కారం దిశగా!

## - బాధితుల నుంచి స్వయంగా వినతులు స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): సమస్యలు తెలుసుకునేందుకు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మరోసారి ప్రజల మధ్యకు వచ్చారు. సమస్యలు చెప్పుకొనేందుకు మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి వచ్చిన బాధితులను సోమవారం స్వయంగా కలిసి వారి బాధలు విన్నారు. వినతి పత్రాలు ఇచ్చేందుకు జనం పెద్ద సంఖ్యలో వచ్చారు. వైసీపీ నాయకుల కబ్జాలు, గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ఒప్పంద ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ పవన్ కళ్యాణ్‌కి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులతో మాట్లాడతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

**బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు:**

కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని స్టాఫ్‌నర్సుల సంఘం ప్రతినిధులు కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐదుగురు స్టాఫ్ నర్సులను నియమించేలా చూడాలని కోరారు.



కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించడంతో పాటు పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ నాయకులు తన తండ్రికి చెందిన ఎకరంన్నర భూమిని కబ్జా చేయడంతో పాటు సగానికి పైగా అమ్మేసి సొమ్ము చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం భావరాజుపాలెంకు చెందిన కృష్ణవేణి అనే మహిళ.. పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ భూమి తమకు వచ్చేలా న్యాయం చేయాలని కోరారు. తమ కుమారుడిని అతడి స్నేహితులే హత్య చేసి రోడ్డు మీద పడేశారని, అయితే పోలీసులు దానిని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి క్లోజ్ చేశారని చోడవరానికి చెందిన సోమాదుల కృప అనే మహిళ తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేలా పోలీసులను ఆదేశించాలని పవన్ కళ్యాణ్‌ని కోరారు.

విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన పలువురు మహిళలు తమకు సొంత ఇల్లు లేదని, రేషన్ కార్డు లేదని, ఒంటరి మహిళ పెన్షన్ రావడం లేదని పవన్ కళ్యాణ్‌కు విన్నవించుకున్నారు. అంతకు ముందు విజయవాడలోని క్యాంపు కార్యాలయం దగ్గరా ప్రజల నుంచి పవన్ కళ్యాణ్ వినతులు స్వీకరించారు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలకు చెందిన నిమ్మగడ్డ అనురాధ అనే మహిళ స్థానిక పంచాయతీలోని అవకతవకలపై ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని అందించారు. కొందరు సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను వివరించారు.

చైతన్యరథం

## పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు

- కృష్ణా జలాలతో కళకళలాడుతున్న సింగరచెరువు
- చెరువుని సందర్శించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): పట్టణపుర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే 3 సింగర చెరువులను సాగర్ జలాలతో నింపగా సోమవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మునిసిపల్ అధికారులతో కలిసి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పల్నాడు ప్రాంత ప్రజలు త్రాగునీటికి పడుతున్న ఇబ్బందులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్ళగానే స్పందించి నాగార్జునసాగర్ డ్యాం డెడ్ స్టోరేజ్‌లో ఉన్నప్పటికీ కుడికాలువకు తాగునీటిని విడుదల చేసి ప్రజలను ఆదుకున్నాడని తెలిపారు. సాగర్ జలాలు విడుదల చేసేందుకు ఇరిగేషన్, మున్సిపల్ శాఖల మంత్రులు రామానాయుడు, నారాయణలు చెప్పిన చొరవ అభినందనీయమన్నారు. త్రాగునీటికై సాగర్ జలాలతో మూడు చెరువులు నింపడం జరిగిందని, స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా చేసేందుకు ఫిల్టర్ బెడ్లను మార్చడం జరిగిందన్నారు. రోజు మార్చి రోజు స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని పట్టణ ప్రజలు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వినుకొండ పట్టణానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, 159 కోట్ల నిధులతో మంచినీటి పథకాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కన మల్లికార్జునరావు మాట్లాడుతూ చెరువులో నీటి సామర్థ్యం తగ్గగానే ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సందర్శించి నెలకొన్న త్రాగునీటి సమస్యను ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి కుడి కాలువకు నీరు విడుదల చేయించి పల్నాడు జిల్లా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కృషి మరువలేనిదన్నారు. సింగర్ చెరువుతోపాటు నియోజకవర్గంలో ఉన్న త్రాగునీటి చెరువుల మొత్తం సాగర్ జలాలతో నింపి ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డి ఈ వెంకయ్య, టిడిపి నాయకులు పఠాన్ అయూబ్ ఖాన్, పీవీ సురేష్ బాబు,పత్తి పూర్ణ చంద్రరావ్, వంకాయలపాటి పెరయ్య, పువ్వాద కృష్ణ మురికిపూడి నసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లంక గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**- పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**

మండపేట (చైతన్యరథం) : కపిలేశ్వరపురం మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలైన కేదార్లంక, వీధివారిలంక, శేరుగూడెం, నారాయణలంక, అద్దంకివారిలంక, పల్లపులంక గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వారు అందించే నిత్యవసర సరుకులు 25 కేజీలు బియ్యం, కేజీ బంగాళాదుంపలు, కేజీ ఉల్లిపాయలు, కేజీ కందిపప్పు, 850 గ్రాముల నూనె లను శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు చేతుల మీదిగా ఆ గ్రామాల ప్రజలకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలిదేవర వసంతరాయుడు, నాతి గవరయ్య, మలకా రామకృష్ణ, పోలాబత్తుల పల్లంరాజు, పిల్లా శ్రీనివాసు, ఉరదా త్రిమూర్తులు, కుప్పాల వీరబాబు, గుర్రటి శ్రీను, సుంకర వీరబాబు, సుంకర శ్రీను, కుప్పాల శ్రీను, మురముళ్ళ శ్రీను, వాడా ప్రసాదరావు, పాలచర్ల శిరీష్, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు నిర్మాణం వేగవంతం చేయండి

## - కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజ్ఞాపన



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర వాణిజ్యానికి ప్రముఖమైన రామాయపట్నం పోర్టును త్వరగా పూర్తి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో రూల్ నెంబర్ 377 ద్వారా ఆయన కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర విభజన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం, 13వ షెడ్యూల్ ప్రకారం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కేంద్రం చేపట్టాలని ఉందని, అందులో రామాయపట్నం వద్ద గ్రీన్‌ఫీల్డ్ డీప్-సీ పోర్ట్‌ను నిర్మించడం ప్రధానమైందన్నారు. రామాయపట్నం వద్ద రూ. 3,736 కోట్ల వ్యయంతో ఫేజ్-1 ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే పూర్తి చేయాల్సి ఉందని, సౌత్, నార్త్‌లో బ్రేక్‌వాటర్ పనులు గత సెప్టెంబర్‌లో పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈ పోర్టులో పనులు దాదాపుగా నిలిచిపోయాయని ఎంపీ వేమిరెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫేజ్ - 1 పనులు పూర్తయితే 4 బెర్తులు ఏర్పాటు అయ్యేవని, పోర్ట్‌లో సంవత్సరానికి 34 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం ఉండేదన్నారు. ఇక మొత్తం బెర్త్‌లు 19 కాగా.. ఈ పోర్ట్ యొక్క కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ దాదాపు 140 మిలియన్ టన్నులు ఉంటుందన్నారు. కంటైనర్లు, బొగ్గు మరియు బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఇతర బెర్త్‌ల కోసం ప్రత్యేక బెర్త్‌లు ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. ఇటీవల సీఎం చంద్ర బాబు నాయుడు రామాయపట్నం పోర్టు పనుల పురోగతిని సమీక్షించారని, ఈ పోర్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వ సాయం అత్యవసరమని నిర్ణయానికి వచ్చారన్నారు. కావున దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఓడరేవులు, షిప్పింగ్ మరియు జల మార్గాల మంత్రి.. రామాయపట్నం పోర్ట్ పనులను సమీక్షించి, ఫేజ్ - 1 పనులు సమయానుకూలంగా పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు విద్యుత్ సమస్యలు రానివ్వద్దు

- పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు వెంటనే మంజూరు చేయండి
- విద్యుత్ శాఖ ఎస్.ఈకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- పాపంపేటలో రోడ్డు సమస్య పరిష్కరించాలని వినతి
- పరిటాల సునీతను కలిసిన అధికారులు, అనధికారులు



రాప్తాడు (చైతన్యరథం): పంటలు సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సమస్యలు ఎక్కడా రానివ్వద్దని విద్యుత్ శాఖ ఎస్ఈకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ ఆదివారం పరిటాల సునీతతో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్యే ఎస్ఈకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో చాలా చోట్ల ట్రాన్స్ ఫార్మర్ల సమస్య ఉందని.. వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే వ్యవసాయానికి అందే విద్యుత్‌లో ఎలాంటి అవాంతరాలు కలగకూడదన్నారు. మరోవైపు కొన్ని కాలనీల్లో వీధి దీపాల సమస్య ఉందని.. కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలిచ్చి వాటిని పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ కూడా వీటిన్నింటిపై రిపోర్టు తెప్పించుకుని.. సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మరోవైపు ఆదివారం చాలా మంది అధికారులు, అనధికారులు, ప్రజలు సునీతను కలిశారు. ఇందులో పాపంపేటకి చెందిన స్థానికులు రోడ్డు సమస్యను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. అనంతపురం రూరల్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు వరకు ఉన్న లింక్ రోడ్డు గురించి వివరించారు. ఇది అహుడాలో 60 అడుగుల రోడ్డు అని ఎవరో తెలియని కొందరు ప్రతిపాదించారని.. మా ప్రాంతంలో నివసించేదంతా నిరుపేదలే, పెద్దగా ట్రాఫిక్ కూడా ఏమీ లేదన్నారు. గతంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అది కేవలం 12అడుగుల బండి జాడ రోడ్డు అని.. అభివృద్ధి దశలో 30 అడుగులుగా మారిందన్నారు. మాకు ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఇప్పుడు రోడ్డు విస్తరణ చేస్తే.. పాఠశాల భవనంతోపాటు చాలా ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కావున ఇప్పుడున్న రోడ్డే మాకు చాలని.. అహుడా చేయబోయే 60 అడుగుల రోడ్డు వెడల్పు మాకు ఎటువంటి అవసరము లేదన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై పరిటాల సునీత సానుకూలంగా స్పందించారు.

## మధ్యాహ్నం బడి భోజన పథకానికి "డొక్కా సీతమ్మ" పేరు పెట్టడం హర్షణీయం

**- మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన బ్రాహ్మణ చైతన్య వేదిక**



అమరావతి (చైతన్యరథం): మధ్యాహ్నం బడి భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షణీయమని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ వ్యాఖ్యానించారు. సోమవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏపీలో కూటమి ప్రభుత్వం నూతన వరవడికి శ్రీకారం చుట్టిందని, భావితరాల సేవలకు నాంది పలికే ప్రక్రియలో భాగంగా... అన్నదాతలకు, అన్నదానానికి స్ఫూర్తి ప్రదాత, అపర అన్నపూర్ణ అయిన "డొక్కా సీతమ్మ" పేరుని "మధ్యాహ్నం బడి భోజన పథకానికి" నామకరణం చేయటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. స్వాతంత్రం రాక పూర్వం నుంచి డొక్కా సీతమ్మ తూ.గో జిల్లాలో లంకల గన్నవరం అనే గ్రామ కేంద్రంగా అప్పట్లో బాటసారులకు అడిగిందే తడువుగా ఆమె, ఆమె కుటుంబ సభ్యులు వంటలు వండి ఉచితంగా అన్నదానం చేసేవారని, అలానే అక్కడి లంకల్లో వరదలు వచ్చిన సందర్భాల్లో కూడా వంటలు వండి పడవల్లో తీసుకెళ్లి అక్కడ ఉన్న బాధిత ప్రజలకు అన్నదానం చేసేవారని తెలిపారు. బ్రిటీష్ వారికి సైతం ఆకలి సమయంలో భోజనాలు అందించి "అపర అన్నపూర్ణ"గా ఆమె ప్రపంచవ్యాప్తంగా అన్నదానానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందన్నారు. అటువంటి ఆమె పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "మధ్యాహ్న బడి భోజన పథకానికి" పెట్టడాన్ని బ్రాహ్మణ సమాజంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె పేరును చాటి చెప్పే విధంగా గత ప్రతిపక్షంలో కొణిదెల పవన్ కళ్యాణ్ వివిధ కార్యక్రమాలు చేయడం జరిగిందని, అలానే ఆమె పేరు ప్రభుత్వ పథకానికి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కృషి వెలకట్టలేనిదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే స్కూలు బ్యాగులు, నోటు పుస్తకాలు, తదితర పథకానికి భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరును, ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థి పురస్కారాల పథకానికి సైంటిస్ట్ మరియు భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్లు పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యండపల్లి శబరి, వంగవేటి చైతన్య చిలుమూరు ఫణి, వద్దమాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య నుంచి నగర వాసులకు విముక్తి కల్పిస్తాం

❑ 4వ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఫలితమే నగరంలో అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు కారణమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తెచ్చి నగరంలోని డ్రైనేజీ సమస్య నుంచి నగర వాసులకు విముక్తి కలిగించేలా చూస్తానని ఆయన చెప్పారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ గురునానక్ నగర్, వెంకటేశ్వరనగర్ పార్కు గజిటెడ్ కనకదుర్గ గజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ పార్కు ఏరియాలలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సోమవారం ఉ దయం పర్యటించారు. అక్కడి డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో కేంద్రం నుంచి టీడీపీ ప్రభుత్వం నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించడానికి సుమారు 450 కోట్ల రూపాయలను తెచ్చి పనులు చేపట్టిందన్నారు. ఆ పనులు సగంలో ఉండగా 2019లో ఎన్నికలు వచ్చాయని, ఆ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం తో ఆపనులు అన్ని సగంలోనే ఆగిపోయాయని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్ట్రామ్ వాటర్ పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టకపోవడమే కాకుండా రూ.270 కోట్ల నిధులను పక్కదారి పట్టించింద న్నారు. అందువల్లనే ఇప్పుడు కొద్ది పాటి వర్షానికే నగరంలోని రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడంతో మళ్ళీ కేంద్రం నుంచి ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో ప్రత్యేకంగా నిధులను తెచ్చి నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తా మన్నారు. డ్రైనేజీ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ తానని చెప్పారు. కార్పోరేషన్‌కు వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం డ్రైనేజీ వ్యవ స్థను మెరుగుపరచడానికి వెచ్చిస్తామన్నారు. సంప్, డ్రైనేజీలను అనుసంధానం చేసి సమ స్యలను పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ కమీషనర్ తో చర్చించి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళతామన్నారు.

కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ .. కుక్కల సమస్య డివిజన్లో చాలా తీవ్రంగా ఉందన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్య ఉంద న్నారు. కొద్ది పాటి వర్షానికే వెంకటేశ్వరనగర్లోని అన్ని డ్రైనేజీ మ్యాన్హెల్స్ పొంగుతు న్నాయన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం డ్రైనేజీ పైపులు వేయడంతో ఈ సమస్య ఉత్పన్నమ వుతుందన్నారు. అత్యాధునిక యంత్రాలను డివిజను తెచ్చి డ్రైనేజీని క్లీనింగ్ చేయడం ద్వారా సమస్యను కొంత వరకు పరిష్కరించ వచ్చున న్నారు. డివిజన్లోని పల్లంగా ఉన్న రోడ్లపై కార్పో రేషన్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టి మరమ్మత్తులు చేయాల్సిందిగా ఆయన కోరారు. డివిజన్లోని ప్రధాన సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే దృష్టి పెట్టి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటు న్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, రావి కృష్ణా రావు, వెలగా భాస్కరరావు, బాపినేని సింహాద్రి, శ్రీనిలయం సాంబశివరావు, జాస్తి కృష్ణారావు, ఘట్టమనేని నాని, చలసాని రమణ, ఏ. ఇ. జస్వంత్, ఎలక్ట్రిల్ ఏ.ఇ మురళీకృష్ణ ఉన్నారు.

## టీడీపీలోకి చినలాటరిపి సర్పంచ్ శివపార్వతి



- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిక

**కందుకూరు (చైతన్యరథం):** గుడ్లూరు మండలం చినలాటరిపి పంచాయతీ సర్పంచ్ మొగిలి శివపార్వతి, సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. ఆమెతోపాటు భర్త మొగిలి లక్ష్మీనారాయణ, ఉప్పలపల్లి యలమందారెడ్డి కూడా పార్టీలో చేరారు. పంచాయతీలోని పెదలాటరిపి గ్రామానికి చెందిన శివపార్వతి, గత ఎన్నికల్లో వైసిపి మద్దతుతో సర్పంచ్‌గా గెలిచారు. మొదటి నుంచి వైసీపీలో క్రియా శీలకంగా కొనసాగుతున్నారు. కాగా వీరికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. గ్రామాభి వృద్ధికి సంబంధించి ఏ విషయమైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అని, చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం పడుతున్న తపన చూసి వైసీపీ నుంచి అనేకమంది టీడీపీలో చేరేందుకు బయటకు వస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టబోతోందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టేల యానాదయ్య, పార్టీ నాయకులు ముప్పా మల్లికార్జున, శోభన్ బాబు, చిట్టేల వెంకటకృష్ణ, మూలే వెంకటేశ్వర్లు, ఎల్లంకి సుబ్బరాములు, కృష్ణ, పొన్నగంటి శ్రీనివాసులు, మాధవ, వెంకటరమణ, కొండయ్య, గుండ్లపల్లి శివ, రవి, సుబ్బారావు, వేణుగోపాల్, కామయ్య, అంకమరావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## శివారు కాలనీలను అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం



**గుంటూరు (చైతన్యరథం):** పశ్చిమ నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతమైన 21 డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. సోమవారం గుంటూరు 21వ డివిజన్‌లోని గాయత్రి నగర్ 50లక్షలు, కృష్ణబాబు కాలనీ 50 లక్షలు సీసీ రోడ్లకు, శశాంక్ గోయల్ కాలనీలో రూ.40 లక్షలతో మంచినీటి పైపుల లైనుకు గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వెనుకబడిన కాలనీలు అనేకం ఉన్నాయని వాటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు డ్రైనేజీ మంచినీటి కల్పనకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రతి డివిజన్లో ప్రతి కాలనీలో తిరిగి సందర్శించిన ప్రాం తాలను వాటి సమస్యలను ప్రత్యేకంగా సమీక్షించుకుంటూ వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థ ఏర్పడిన తరువాత కూడా క్షేత్రస్థాయిలో కనీస సదుపాయాలపై కూడా దృష్టి పెట్టకపోవడం శోచనీయమని, కాలనీలో కనీసం మంచినీటి లైన్ కూడా లేకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని గళ్ళా మాధవి మండిపడ్డారు. ఈ సందర్భంగా శంకుస్థాపన విచ్చేసిన గళ్ళా మాధవికి డివిజన్లో మురుగనీరు నిలిచి ఉండటం, డస్ట్ బిన్ ఏర్పాటు చేయకలేకపోవడం వలన ప్రజలు ఆ చెత్తను రోడ్డు మీద వేస్తున్నారని, దీనివలన ప్రజలే అనారోగ్యం బారిన పడుతున్నారని, వెంటనే డస్ట్ బిన్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. అదే మాదిరిగా కేవీపీ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ వైద్య సిబ్బందిని అడిగి ప్రజలకు అందే వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మెడికల్ టాబ్లెట్ మరియు ఇతర మెడిసిన్ ను పరిశీలించి, ప్రజలకు మంచి వైద్యం అదేవిధంగా పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళ మాదవి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి (నన్నే), చంటి(జనసేన), బాబు ఖాన్(బీజేపి), కంచర్ల సాంబశివరావు, కసుకుర్తి హనుమంతరావు, మల్లెల మూర్తి, షరీఫ్, బడే మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజారును ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** రైతులు కోసమే రైతు బజార్.. రైతుల పండించిన కూరగాయలను వారే స్వయంగా అమ్ముకునే విధంగా అదనంగా మరొక రైతు బజారును ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు బజార్లో ఏర్పాటు చేసిన రెండవ రైతు బజార్ ను స్థానిక మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారావుతో కలిసి తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. గతంలో టీడీపీ హాయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు బజార్లు రైతులకు మరియు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. జగ్గయ్యపేటలో ఉన్న పాత రైతు బజార్లో రైతులకు కౌంటర్లు సరిపోకపోవడంతో రైతుల కోరిక మేరకు అదనంగా మరొక రైతు బజార్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల పండించిన పంట రైతులే అమ్ముకోవడం ద్వారా వారికి సరైన గిట్టుబాటు రావడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కూడా రైతులు ద్వారా కొనుగోలు చేయడం వల్ల కూరగాయలు తక్కువ ధరకు దొరుకుతున్నాయని పేర్కొన్నారు. కావున ఈరోజు ప్రారంభించిన రైతు బజార్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ మరియు వార్డ్ కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వర రావు, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, సామినేని మనోహర్, వేదులాపురి సైదా, కర్ల జోజి మరియు అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషం

- మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపి బ్రాహ్మణ సాధికారక సమితి రాష్ట్ర సభ్యురాలు తడకపల్లి సుధ



**విజయవాడ (చైతన్యరథం):** పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం పట్ల మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి బ్రాహ్మణ సాధికారక సమితి రాష్ట్ర సభ్యురాలు తడకపల్లి సుధ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తడకపల్లి సుధ మాట్లాడుతూ... ఆంధ్రదేశంలో కొంత కాలం క్రితం వరకు డొక్కా సీతమ్మ పేరు తెలియని వారు ఉండేవారు కాదని, ఆమె అన్నదానం ఖ్యాతి ఖండాంతరాల్లోనూ వ్యాపించి ందని కొనియాడారు. బ్రాహ్మణ సమాజంలో పుట్టిన ఆమె 180 ఏళ్ల క్రితమే ఆకలి అంటూ వచ్చిన వారందరి కడుపు నింపిన గొప్ప మనసు డొక్కా సీతమ్మ సొంతమని అన్నారు. ఆస్తులు కరిగి పోయినా, కష్టాలు కుంగదీసినా, చరమాంకం వరకు నిత్యా న్నదానం కొనసాగించి ఆంధ్ర అన్న పూర్ణమ్మగా కీర్తిగా గావింపబడ్డారని అన్నంపెట్టే అమ్మగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అలాంటి మహోత్మురాలి గొప్పతనాన్ని గుర్తించి ఆమె పేరు మధ్యాహ్న భోజ న పథకానికి పెట్టిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నరకయాతన అనుభవిస్తూ పరీక్షలకు సిద్ధమవుతున్నాం

## - సీజేఐకి సివిల్స్ విద్యార్థి లేఖ

**ఢిల్లీ** : ఢిల్లీలోని కోచింగ్ సెంటర్‌లో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే అక్కడి పరిస్థితులను వివరిస్తూ.. ఓ విద్యార్థి సుప్రీం కోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్‌కు సివిల్స్ విద్యార్థి లేఖ రాశారు. నిత్యం నరకంలో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల చుట్టూ ఉన్న విద్యార్థుల జీవన స్థితిగతులను నరకంగా ఉన్నాయని అభివర్ణించారు. ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ల చుట్టూ ఉన్న జీవితంపై విద్యార్థి అవినాష్ దూబే రాసిన లేఖలో మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం, కోచింగ్ సెంటర్ల నిబంధనల ఉల్లంఘన గురించి ప్రస్తావించారు. తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

ఢిల్లీలోని కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లోని బేస్‌మెంట్‌లో చనిపోయిన ముగ్గురు సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల మృతికి కారణమైన నగర అధికారులు, ఇతరులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి డిమాండ్ చేశారు. అవినాష్ దూబే రాసిన ఈ లేఖ ఢిల్లీలోని రాజేంద్ర నగర్, ముఖర్జీ నగర్ వంటి కోచింగ్ సెంటర్లలో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయాలను కూడా పేర్కొన్నారు. ఇక్కడ నివాసితులు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వరదలతో పోరాడుతున్నారని చెప్పుకొచ్చారు.

**ఇదీ జరిగింది...**

గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

'వర్షం కారణంగా బేస్‌మెంట్‌లో వరద నీటితో నిండిపోయి ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మోకాళ్ల లోతు మురుగునీటిలో నడవాల్సి వస్తోంది. నేడు మా లాంటి విద్యార్థులు నరకయాతన అనుభవిస్తూ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.' అని దూబే లేఖలో పేర్కొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని అవినాష్ లేఖలో ధ్వజమెత్తారు. మురుగునీటి కాలువల సక్రమ నిర్వహణ గురించి కూడా ఇది ఆందోళనలను లేవనెత్తింది. వరదల సమయంలో వర్షపునీటిలో మురుగునీరు కలుస్తుంది. మురుగు కొన్నిసార్లు ఇళ్లలోకి కూడా ప్రవేశిస్తుందని చెప్పారు.

ప్రభుత్వ అధికారుల ఉదాసీనత వల్లే విద్యార్థులకు భద్రత లేదని పేర్కొన్నారు అవినాష్. 'మాలాంటి విద్యార్థులు ఏ రకంగా చూసినా లక్ష్యం దిశగా పయనిస్తున్నాం. కానీ నిన్నటి సంఘటన విద్యార్థుల జీవితాలకు భద్రత లేదని రుజువు చేసింది. పై సంఘటన చాలా హృదయ విదారకమైనది. ఆందోళన కలిగిస్తుంది. నీటి ఎద్దడి కారణంగా (అటువంటి) కేంద్రాలలో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఉంది. విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అవసరం ఉంటే నిర్భయంగా చదువుకుని.. దేశాభివృద్ధికి భాగస్వాములవుతాం.' అని లేఖలో అవినాష్ పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంతోపాటు చదువుకోవడం హక్కు అని విద్యార్థి లేఖలో తెలిపారు. దేశ రాజధానిలో నీటి సమస్యకు సంబంధించి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి, అత్యవసర ప్రతిస్పందన, వైద్య చర్యలను పటిష్టం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

ఈ ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 105, 106(1), 115(2), 290, 35 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే



యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండి పోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు. అవినాష్ రాసిన లేఖను పిటిషన్‌గా పరిగణించాలా వద్దా అనేది సీజేఐ డీవై చంద్రచూడ్ ఇంకా నిర్ణయించలేదు.

# అగ్నివీరులపై ప్రకటనకు రెడీ

## - రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ అభ్యంతరం



**న్యూఢిల్లీ:** అగ్నివీర్ 'చక్రాయుధం' లో యువత చిక్కుకున్నారని, అగ్నివీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ, అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పుడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. "జాతీయ భద్రత అంశా చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు అగ్నివీర్ సోల్జర్స్ అంశంపై సభలో ప్రకటన చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరుల నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూకశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్సూరెన్స్ ఇచ్చారనే కానీ, ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు.

**బీజేపీ 'చక్రాయుధం'**

దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు చిక్కుకున్నారని అన్నారు. పద్మవ్యూహం కమలాకారంలో ఉంటుందన్నారు. కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, రైతులు భయపడుతున్నారని, అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోదీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ..'' మీరు కోరితే ఎన్ఎస్ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను" అని అన్నారు..

# మహారాష్ట్ర మరో మణిపూర్ కావచ్చన్న పవార్.. తప్పుపట్టిన బీజేపీ

**ముంబై:** మహారాష్ట్రలో హింస తలెత్తేందుకు అవకాశాలున్నాయంటూ ఎన్సీపీ-ఎస్పీ చీఫ్ శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తప్పుపట్టింది. శరద్ పవార్ వంటి సీనియర్ నేత నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వెలువడతాయని తాము ఊహించలేదని బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్‌కులే అన్నారు. మహారాష్ట్రలో హింస, కుల ఘర్షణలు చోటు చేసుకోవచ్చని శరద్ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని, రాష్ట్రానికి 40 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి నుంచి ఇలాంటి మాటలు తాను ఊహించలేదని చెప్పారు.

**శరద్ పవార్ ఏమన్నారు?**

శరద్ పవార్ ఆదివారంనాడు ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, అక్కడ హింసను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. మహారాష్ట్రలో కూడా మరాఠా రిజర్వేషన్ల కోసం నిరసనలు జరుగుతున్నాయని, మణిపూర్ తరహాలోనే ఇక్కడ కూడా హింసాత్మక ఘటనలు తలెత్తే అవకాశాలున్నాయని అన్నారు. అయితే ఎందరో మహనీయులు మహారాష్ట్రలో సామరస్యాన్ని పొంపొందించేందుకు కృషి చేసినందున అలాంటి ఘటనలు జరక్కపోవచ్చని అన్నారు. రిజర్వేషన్ల అంశంపై మరాఠా, ఓబీసీ కమ్యూనిటీల మధ్య అసంతృప్తులు పెరుగుతున్నందున మరాఠా యాక్టివిస్ట్ మనోజ్ జారంగే పాటిల్, ఓబీసీ నేతలతో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు.



**దిగజారుడు రాజకీయాలు వద్దు..**

కాగా, పవార్ వ్యాఖ్యలపై చంద్రశేఖర్ బావన్‌కులే స్పందిస్తూ, మహారాష్ట్ర ప్రజలు హింసను ప్రోత్సహించరని, పవార్‌కు ఆ అవిషయం తెలిసినప్పటికీ దిగజారుడు రాజకీయాలను ఆయన కోరుకుంటున్నారని అన్నారు. రాజకీయాల కోసం మహారాష్ట్రను, ప్రజలను పవార్ అప్రతిష్టపాలు చేస్తున్నారని అన్నారు. ఎలాంటి పరిస్థితినైనా అదుపు చేసే సామర్థ్యం దేవేంద్ర ఫడ్నవిస్‌కు ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం విపక్షంలోని కొందరు నేతలు అశాంతిని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారనేది నిజమని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ కులాల మధ్య చిచ్చుకు విపక్ష నేతలు ప్రయత్నించారని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించిన విషయం ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బావన్‌కులే పేర్కొన్నారు.

# మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్

**ఢిల్లీ** : మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురిపై సీబీఐ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 25న పొడిగించిన విషయం తెలిసిందే. కేసు విచారణ అగస్టు 8న జరుగనున్నది. తిహార్ జైలు నుంచి కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. తిహార్ జైలులోనే కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. సీఎం కేజ్రీవాల్‌తో పాటు మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరు



నేతలకు జూలై 31 వరకు రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 31 వరకు కస్టడీని పొడిగించింది. ఇంతకు ముందు జూలై 12న సీబీఐ విచారిస్తున్న ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ నెల 25 వరకు జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను న్యాయమూర్తి కావేరీ బవేజా కస్టడీని ఈ నెలాఖరుకు పొడిగించారు